ప్రజాశక్తి
శుక్రవారం 7 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఎంఎల్ఎలకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో కూటమి విజయం ఓ చారిత్రాత్మకమని జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కలయిక ఓ అద్భుతమని వ్యాఖ్యానించారు. గురువారం నగర నియోజకవర్గానికి కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎ పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామ్ నారాయణరెడ్డి లను ఆయన కలిసి శాలువాతో సత్కరించారు. నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ అవినీతిరహిత సమాజం ఏర్పాటు చేయడమే పవన్ కళ్యాణ్ ఆశయం.. లక్ష్యం అని తెలిపారు. కూటమితోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కష్ణ పెన్నా రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర మహిళా నాయకురాలు నాగరత్నం, నాయకులు , చిరంజీవి యువత వేమూరి రవి , కారంపూడి కష్ణారెడ్డి ,గుర్రం కిషోర్, పవన్, శ్రీనాథ్ ,కవిత, ఆషిక్ ఉన్నారు.

మంత్రి పదవి వరించేదెవరినో..!

సార్వత్రిక ఎన్నికలు ముగిశాక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు చక చక ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 9న ప్రధానిగా మోడీ, సిఎంగా 12న చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. నెల్లూరు జిల్లాలో చరిత్రలో టిడిపి పదికి పది స్థానాలు, భారీ మెజార్టీలో విజయం సాధించారు. ఇప్పుడు మంత్రివర్గ ఏర్పాట్లపై చర్చలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అవకాశం దక్కే పరిస్థితులు కనిపనిస్తున్నాయి. రాష్ట్ర కేబినెట్‌లో మాజీ మంత్రి పి. నారాయణ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికన తీసుకుంటే మరో మంత్రికి అవకాశం వస్తుందని తెలుస్తోంది. సీనియర్ నేత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు మంత్రిపదవి ఆశిస్తున్నవారిలో ఉన్నారు..

- ◆కేంద్ర మంత్రి వర్గంలో 'వేమిరెడ్డి'..?
- ◆రాష్ట్రంలో నారాయణకు బెర్త్ ఖరారు
- ◆ఆశగా సోమిరెడ్డి, ఆనం, కోటంరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరుప్రతినిధి :కొత్త ప్రభుత్వంలో నూతన మంత్రివర్గంపై అనేక చర్చలు సాగుతున్నాయి. కేంద్రం, రాష్ట్రంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వం భారీ మెజార్టీ సాధించింది. రెండు చోట్ల ఉమ్మడి అభ్యర్థులు మంత్రివర్గంలో ఉంటారని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి కీలకంగా మారింది. ఆయన మద్దతుపైనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు సాగుతోంది. ఈనేపథ్యంలో కేంద్రంలోని కొత్త ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి ముగ్గురికి మంత్రి పదవులు వస్తాయని, అందులో ఒకటి బిజెపికి, రెండు టిడిపికి ఉంటాయని ప్రచారం సాగుతోంది. టిడిపికి ఇచ్చే రెండు మంత్రి పదవుల్లో ఒకటి శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్‌నాయుడు, మరొకటి నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరు ఉన్నట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాలో అత్యధిక స్థానాలు గెలవడంలోనూ, ఎంపిలకు ఆర్థిక సహాయం అందించి, పార్టీకి బలం చేకూర్చేలా చేయడంతోపాటు భారీగా ఖర్చు చేశారు. ఈ దృష్యా ఆయన పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి టిడిపి బోర్డు సభ్యురాలుగా కొనసాగారు. దీనిని కొనసాగించాలని చెబుతున్నట్లు సమాచారం. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం తొలుత ఇష్టం లేదు. అందుకే రాజ్యసభ సీటుతో సరిపెట్టుకున్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక పరిస్థితుల్లో నెల్లూరు ఎంపిగా పోటీచేయాలని బలవంతంగా ఒప్పించారు. అటు తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో టిడిపి ఎంపి అభ్యర్థిగా లోకసభ నుంచి పోటీచేశారు. ఇప్పుడు విజయం సాధించారు. పార్టీ అధినేత నిర్ణయం ప్రకటించినా వేమిరెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. కేంద్రమంత్రి పదవి ఇస్తారంటే ఎవరూ వద్దు అని చెప్పరని ఆయన అనుచరులు చెబుతున్నారు. రాష్ట్ర కేబినెట్‌లో మాజీ మంత్రి పి.నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. 2014 టిడిపి ప్రభుత్వంలో నారాయణకు ఎంఎల్‌సి పదవి ఇచ్చి, మున్సిపల్‌శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. అదే సమయంలో అమరావతి అభివృద్ధికి ఆయన కీలకంగా వ్యవహరించారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలు స్వీకరించడానికి నారాయణ రాత్రి, పగలు కష్టపడ్డారు. రాజధాని నిర్మాణ సమయంలోనూ ఆయన కీలకంగానే ఉన్నారు. అక్కడ ప్రతి అంశం నారాయణకు తెలుసు. అందుకే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణానికి మళ్లీ శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది. అన్ని విషయాలు తెలిసిన నారాయణకు అదే బాధ్యతలు ఇస్తారని ప్రచారం సాగుతోంది. పార్టీ నేతలు కూడా అందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి(నెల్లూరు)

పొంగూరు నారాయణ
ఎంఎల్ఎ (నెల్లూరు సిటీ)

ఆనం రామనారాయణరెడ్డి
ఎంఎల్ఎ (ఆత్మకూరు)

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
ఎంఎల్ఎ (సర్వేపల్లి)

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
ఎంఎల్ఎ (నెల్లూరు రూరల్)

జిల్లా నుంచి ఆశావాహులు..!

రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కోసం జిల్లా నుంచి అనేక మంది ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో 20 మందికి మాత్రమే మంత్రి పదవి దక్కే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాల వారీగా ఇస్తారా, లేదా విభజన జిల్లాల వారీగా ఇస్తారా అనేది స్పష్టం కాలేదు. ఉమ్మడి జిల్లాలో పదవులు ఇస్తే ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. తనకు ఇదే చివరి ఎన్నికలు అని అందుకే మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబు నాయుడును కోరినట్లు తెలిసింది. అందుకోసం వెంకటగిరి టికెట్ కావాలని చివరి వరకు పోరాటం చేశారు. చివరికి ఆత్మకూరుతో సర్దుకున్నారు. సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఇదే చివరి అవకాశం టికెట్ ఇవ్వడానికే ఆయనకు అనేక ఆంక్షలు పెట్టారు. తనకు చివరిగా అవకాశం ఇస్తారని చూస్తున్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. తనకన్నా చిన్నవాడు అనిల్‌కుయార్‌యాదవ్‌కు మంత్రి పదవి వచ్చింది. తాము మూడు సార్లు వరుసగా ఎంఎల్ఎగా ఎన్నికయ్యానని మంత్రి పదవి ఇవ్వాలని ఆశపడుతున్నట్లు తెలిసింది. ఎవరిని మంత్రి పదవి వరిస్తుందో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే..

ముగిసిన ఎన్నికల కోడ్ : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో తుది ఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగియడంతో గురువారం సాయంత్రం జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన రిటర్నింగ్ అధి కారులకు,ప్రజలు, అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ కలెక్టర్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మార్చి 16న జిల్లాలో అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్ ముగిసిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో సుదీర్ఘంగా 82 రోజుల పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లో జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వివిధ బందాలను నియమించి ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించినట్లు కలెక్టర్ చెప్పారు. మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా పూర్తికాగా, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తయినట్లు కలెక్టర్ చెప్పారు. ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంల పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసి శాంతి భద్రతలు కాపాడిన పోలీస్ శాఖకు,ప్రింట్,ఈలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కతజ్ఞతలు చెప్పారు.

కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎంఎల్ఎలకు ఎన్‌జిఒ నేతల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి గా భాద్యతలు చేపట్టబోతున్న టిడిపి నాయకులు నారా చంద్ర బాబు నాయుడుకి రాష్ట్ర, జిల్లా ఎన్‌జిఒ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాష్ట్ర, జిల్లా ఎన్‌జిఒ సంఘం నాయకులు జిల్లాలో విజయం సాధించిన నగర శాసన సభ్యులు పొంగూరు నారాయణని, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, ఆత్మకూరు శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిను మర్యాద్ పూర్వ కంగా కలసి శుభాభినందనలు తెలియ జేశారు. ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు,ఏ పీ యెన్ జీ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రామ కష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కరుణమ్మ, మధు, శ్రీధర్,కష్ణకుమార్,గిరిధర్, పెంచలయ్య, మహిళా జిల్లా చైర్ పర్సన్ చిన్నమ్మ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ లత, నగర అధ్యక్షులు రామకష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్,జనార్ధన్ రావు, చెంచయ్య, పొదలకూరు తాలుక అధ్యక్ష కార్య దర్శులు శ్రీనివాసులు,చిరంజీవి,రాపూరు అధ్యక్షులు మల్లిఖార్జున,ఆత్మకూరు కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు

చంద్రబాబు, లోకేష్‌తో
టిడిపి జిల్లా నేతలు భేటి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లాలో భారీ మెజార్టీ సాధించిన జిల్లాకు చెందిన ఎంపి, ఎంఎల్ఎలు, నేతలు గురువారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ప్రత్యేకంగా భేటి అయ్యారు. శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు వేరు వేరుగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

చంద్రబాబునాయుడును కలిసిన కోటంరెడ్డి సోదరులు

అభివృద్ధి చేసి చూపిస్తాం..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణ గెలుపు కోసం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధలు ఎంతో కషి చేశారని వారి సేవలు మరిచిపోలేమని నెల్లూరు సిటీ ఎంఎల్ఎ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక నివాసాలకు వెళ్లి గురువారం పొంగూరు నారాయణ, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు పుష్పగుచ్చాలు అందచేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తన విజయానికి వారు చేసిన కృషిని కొనియాడారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

వర్షం కురిసింది..!

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ : మే నెలలో భానుడు ప్రచండ రూపం దాల్చడంతో ఎండలు భగభగ మం డాయి. దీంతో ఉక్క పోతతో పాటు వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నైరుతి పవనాలు రావడంతో వర్షం పడటంతో ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. నెల్లూరులో గురువారం సాయంత్రం వర్షం పడటంతో వాతావరణం చల్లబడింది. సకాలంలో వర్షం కురిస్తే పంటలు కూడా సాగు చేసుకోవచ్చని రైతన్నలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఎన్నికల్లో అఖండ విజయంతో తెలుగు తమ్ముళ్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం సమీ పంలోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద టిడిపి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల్లో లభించిన గెలుపు, అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీతో గెలు పొందిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయం పట్ల వారు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలా భిషేకం నిర్వహించి పూలమాల వేశారు. ఇస్కపా లెంలో సర్పంచ్ ఇంగిలేల వెంకట చై తన్య కుమార్, కోవెరపాలెంలో ము త్యాలు శ్రీనివాసులు, నరుకూరులో కొణతం రఘుబాబు, తోటపల్లి గూడూరు లో మన్నెం జితేంద్ర, వరిగొండలో పిఏసి ఎస్ మాజీ చెర్మ న్ కోడూరు శ్రీనివా సులు రెడ్డి (వరిగొండ చినబాబిరెడ్డి), మల్లిఖార్జునపురంలో తాళ్లూరు జీవ రత్నం, కోడూరులో కావల్ రెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, వీరబోయిన గంగాధర్, వెంకన్నపాలెంలో చింతా సీతారామ య్య, తదితరుల ఆధ్వర్యంలో సం బరాలు జరిగాయి.

ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఆర్యవైశ్యులకు యువ ఆర్యవైశ్య టిడిపి నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్ పేరుపేరునా హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కూటమి కందుకూరు నియోజకవర్గ ఎంఎల్శ్రీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్యవైశ్యులకు సుధీర్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు– తెట్టు రహదా రీ లో స్థానిక డాబా హోటల్ దగ్గర రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని కారు ఢీకొని వెళ్లిపోవడంతో అమావాస్య వారం గ్రామానికి చెందిన అంజయ్య అనే వ్యక్తికి కుడి కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. గాయపడిన వ్యక్తిని కొందరు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించడంతో ప్రధమ చికిత్స అందించి పంపించారు. గాయపడిన అంజయ్య ఆర్‌టిసి డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం.

ఓడిన బెట్టింగ్‌రాయుళ్లకు కష్టాలు..

ప్రజాశక్తి-కందుకూరు : శాసనసభ ఎన్నికల్లో గెలుపు ఓటములపై పందాలు కాసిన కొందరు వ్యక్తుల కుటుంబాలు సమస్యల సాగరంలో పడ్డాయి. పందేలలో పెద్ద మొత్తాలు ఒడ్డీ ఓడిన కొందరు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతుండగా మరికొందరు ఊరు వాడ విడిచి పరారయ్యారు. పెద్ద మొత్తంలో పందేలు కాసిన ఉలవపాడు మండలం, కరేడు గ్రామ పంచాయతీకి చెందిన ఓ వ్యక్తి బుధవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ వ్యక్తి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితీరుతారంటూ కావలి ప్రాంతం వారితో సుమారు రూ. 34 లక్షల పందేం కాశాడు. విశేషమేమిటంటే ఆ వ్యక్తి సాంప్రదాయకంగా వైసిపి వాది. అయినప్పటికీ పోలింగ్ కొద్ది రోజులు ముందు తెలుగుదేశం పార్టీ లో చేరాడు. సైకిల్ శిబిరం తరపున పోలింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేశారు. అయితే వైసిపికి చెందిన కందుకూరు నియోజకవర్గ కీలక నేత ఒకరు చెప్పిన మాట మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి కొలువులు తీరుతుందని నమ్మి పందేలు కాసి దెబ్బ తిన్నాడు. వలేటివారిపాలెం మండలానికి చెందిన వైసిపి నాయకుడి సమీప బంధువు ఒకరు ఒక కోటి 50 లక్షల మేరకు పందెంలో ఓడి పరారయ్యారని తెలిసింది. వాస్తవానికి ఆ పందెం డబ్బు అంతా ఆ వ్యక్తిది కాదు. ఇతరుల నుంచి పందేకు మధ్య వర్తిగా, ,పెద్ద మనిషిగా డబ్బులు తీసుకున్నాడు. తన వద్దకు వచ్చిన డబ్బుని అత్యాశతో తానే మరో పందెం కాసి ఓడిపోయాడు. అతనిని నమ్మి మధ్యవర్తిగా డబ్బులు ఇచ్చిన కొందరు వ్యక్తులు ఫోన్ చేస్తుంటే ఆ వ్యక్తి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు తెలుస్తుంది. కందుకూరు పట్టణంలో అక్రమ వ్యాపారానికి పేరు మోసిన ఓవ్యక్తి ఇలాగే పందెపు రాయళ్ల మధ్య పెద్దమనిషిగా నిలుస్తూ పందెపు డబ్బు తన వద్ద ఉంచుకున్నారు. మధ్యవర్తిగా తన వద్ద ఉంచుకున్న డబ్బు తాను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి తీరుతుందంటూ పందెం కాసి ఓడిపోయాడు. ఆ వ్యక్తి వద్ద డబ్బు పెట్టిన పందెం రాయుళ్లు కొండేపి నియోజకవర్గానికి చెందిన వారుగా తెలిసింది. తమ డబ్బుకు సమాధానం రాకపోవడంతో కొండేపి ప్రాంతం పందెం రాయుళ్లు అనధికారికంగా పోలీసులను ఆశ్రయి ంచాలని ప్రయత్నిస్తున్నారు. కందుకూరు నియో జక వర్గంలో ఇలాంటి పందాలు, మోసాలు విచ్చల విడిగా సాగాయని, ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి.

సుదర్శి పాలస్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :తుది శ్వాస వరకు నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని, బలహీనవర్గాల హక్కుల సాధన, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన ఉద్యమ నేత పాలస్ అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో కందుకూరు ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమంలో నిరంతరం తన ఉద్యమాలతో అందరికీ కమ్యూనిస్టు యోధుడిగా ప్రసిద్ధిగాంచిన సుదర్శి పాలస్ 8వ వర్ధంతి గురువారం జరిగింది. సిపిఐ కార్యదర్శి సురేష్ బాబుతో పాటు సిపిఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ బలహీన వర్గాల్లో జన్మించి తన వర్గాల ప్రజలు తమ హక్కుల సాధన కోసం నిరంతరం అవమానాలు, దాడులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థి ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ బలహీన వర్గాల్లో జన్మించి తన వర్గాల ప్రజలు తమ హక్కుల సాధన కోసం నిరంతరం అవమానాలు, దాడులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను నేరుగా గుర్తించి విద్యార్థి ఉద్యమంలోనే నిరంతరం ప్రజల పక్షాన ఉద్యమించి ఐదు దశాబ్దాలకితమే ఎంఎ లిటరేచర్ విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగం లభించినా వద్దని శ్రీకాకుళ ఉద్యమ ప్రారంభంలో ప్రారంభనేతగా ఉండి శ్రీకాకుళ ఉద్యమాన్ని ఉరక లెక్కించిన మహనీయుడు పాలస్ అని అన్నారు.కందుకూరు ప్రాంతంలో నిర్భవి పాఠశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది పేద వర్గాల బిడ్డలకు ఉజ్వల భవిష్యత్తును అందించిన పేదల పక్షపాతి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు మురళి, ఆనందమోహన్, రాము, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, వినయ్ ఉన్నారు.

పాలస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కార్యకర్తల కష్టం ఫలించింది : టిడిపి

ప్రజాశక్తి- వెంకటాచలం: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టం ఫలించి సోమిరెడ్డి విజయం సాధించారని టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కాకాని గోవర్ధన్ రెడ్డి వైసిపి ఐదేళ్ల పాలనలో టిడిపి నేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన, కక్ష సాధింపుచర్యలకు పాల్పడ్డారనాన్రు. ప్రజలను భయభ్రాంతులను గురిచేశారన్నారు. టిడిపి అన్న వారి ఆస్తులను కొల్లగొట్టిన, అరాచకాలకు పాల్పడ్డారన్నారు. వీటన్నింటికి ఎదుథెడ్డి నిలబడి సోమిరెడ్డికి అండగా నిలచిన ప్రతి ఒక్క టీడీపీ నేత, కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు.

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు : అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలిస్తుందని పాలపిట్ట రచయిత ముప్పవరపు కిషోర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయ ఉద్యమం విద్యార్థులను యువతను మేధావులను సమీకరించింది.. సాహిత్యము, శాస్త్ర సాంకేతిక విజ్ఞానము గ్రంథాలయం అందించి విజ్ఞాన కేంద్రంగా విరాజిల్లుతుందని పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు. కిషోర్ అన్నారు. కందుకూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో పౌర శాఖ గ్రంథాలయం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాలపిట్ట రచయిత ముప్పవరపు కిషోర్ పాల్గొని మాట్లాడారు. వేసవి శిక్షణ శిబిరంలో పాలపిట్ట పుస్తకం పరిచయం చేయటం విద్యార్థులకు అందించటం ఆనందకరమైన విషయం అన్నారు. వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథ పాలకురాలు నాగరజని మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయో గపడిందన్నారు. దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడారు. అమ్మ ఫౌండేషన్ వెల్ఫేర్ అధ్యక్షులు బివి రమణ, శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు ఏవిఆర్ మూర్తి మాట్లాడారు. గ్రంథాలయ అభివద్ధి కమిటీ సభ్యులు చిల్లర సుబ్బారావు,పగడాల రోశయ్య, ఎస్కే ఖాదర్ భాష, జి శ్రీనివాసులు, సిహెచ్ నాగేశ్వరరావు ఉన్నారు.

'ఇంటూరి'కి శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు పట్టణానికి చెందిన పలువరు బ్రాహ్మణ సామాజికవర్గం వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘ నంగా సన్మానించారు. వేద ఆశీర్వచనం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ దైవంతో సమానమైన బ్రాహ్మణులు తనని ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో తనకి మద్దతు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ రాజ్ రిటైర్డ్ డి. ఇ. ఇ మంచిరాజు మురళీమోహన్, ఆర్ వెంకటేశ్వర్లు, శ్రీరామగిరి శ్రీరామమూర్తి, చలం చర్ల సుబ్బారావు, రమణ మూర్తి, ఎవి రావు,రాధాకష్ణమాచార్యులు, నందనవనం రామసుబ్బారావు, విప్పగుంట నాగరాజారావు, పిన్న రాజు ప్రభాకర్ రావు, నాగేశ్వర రావు, శేషగిరిరావు, సురేష్, నాగరాజు,గౌరీ శంకర్, సాయిరాం ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని నరసాపురం ఎస్‌సి కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభాలు బిగించి ఉన్న ఎర్త్ వైర్లోకి విద్యుత్ ప్రవహిస్తున్నట్లు నరసాపురం గ్రామస్తులు తెలిపారు. మేత కోసం జీవలు ,పశువులు అక్కడికి వెళ్లిన ప్రతిసారి విద్యుత్ షాక్ తగిలి మతి చెందుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి విద్యుత్తు తీగ తగిలి నరసాపురానికి చెందిన గ్రామస్థుడు మతి చెందిన సంఘటన గ్రామస్తులకు భయాందోళన కలిగించింది. విద్యుత్ స్తంభాలకి అల్లుకున్న చెట్ల పొదలని తొలగించాలని ఎర్త్ వైర్లకి విద్యుత్ ప్రసారం కాకుండా చూడాలని విద్యుత్తు అధికారులకి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్త్ వైర్లకి విద్యుత్ సరఫరా కాకుండా చూడాలని కోరుతున్నారు.

పెద్దపవనిలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం, కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరరావు భారీ మెజార్టీతో విజయం సాధించడంతో టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మం డలంలోని పెద్దపులిలో గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. ఇంటూరి నాగేశ్వరరావుకి శు భాకాంక్షలు తెలియజేశారు. సాంబయ్య మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేసేందుకు టిడిపి శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేయడం జరిగిందన్నారు పెద్దపవనిలో గతంలో ఎన్నడు లేని విధంగా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీని గ్రామంలో తీసుకురావడం జరిగిందని దీనికి కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పెద్దపవని గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ గణపనేని నర్సింగారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు,షేక్ రఫీ, ధనుము మధు నీలం మాధవరావు, ఐలురెడ్డి, కరిముల్లా,సత్తెనపల్లి కొండలరావు, వెంకటేశ్వర్లు,వినయ్,సుబ్రహ్మణ్యం ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న
టిడిపి అధ్యక్షులు సాంబయ్య

టిడిపి సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతోపాటు కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు గురువారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని అంకమ్మ గుడిలో 101 టెంకాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు,గాలంకి ప్రసాదు టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,కండే మాల కొండయ్య, అర్ధాకుల బాబు,అర్ధాకులు చిన్న సత్యం,గనకనపల్లి బాల నారాయణ,కిలారి రమణయ్య,అర్ధాకుల పెద్ద సత్యం ఉన్నారు.


లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

లోకేష్‌ను కలిసిన వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-విడవలూరు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును, నారా లోకేష్‌లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలతో పాటు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో భేటీ అయి చంద్రబాబు నాయుడుకు, లోకేష్‌లకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నెల్లూరు పార్లమెంట్ కోవూరు నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలుపొందినందుకు చంద్రబాబు నాయుడు వేమిరెడ్డి దంపతులను అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసమే బాబును ఎన్నుకున్నారు..

ప్రజాశక్తి-కోవూరు

వైసిపి నిరంకుశ పాలనకు చరమగీతం పెట్టి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడంలో రాష్ట్ర అభివృద్ధి కోసమేనని పోతిరెడ్డి పాలెం గ్రామ ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు కౌంటింగ్‌లో కూటమికి వచ్చిన ప్రజాదరణ చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు రాష్ట్రంలో రాజకీయ మార్పు కోరుతూ టిడిపి కూటమికి ప్రజలు ఎంతగానో ఆదరించాలని తెలిపారు. చదువుకున్న యువత కూటమికి మద్దతు పలికారన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసే విధంగా పరిపాలన చేశారన్నారు. తన అహంకారమే

జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు.రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలకు పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ కూటమికి ఓటు వేశారన్నారు. వ్యవసాయం పూర్తిగా నిర్వీరావం కావడమే కాకుండా నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని తెలిపారు. సమస్య పరిష్కారం కోసమే టీడీపీని ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు.


కాకర్లను అభినందిస్తున్న లోకేష్

'కాకర్ల' కు నారా లోకేష్ అభినందన

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. గురువారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కాకర్ల ప్రవీణ దంపతులు ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నారా లోకేష్, కాకర్ల సురేష్‌ను అలింగనం చేసుకుని రికార్డు సృష్టించావని అభినందించారు. ఉదయగిరి నియోజకవర్గంలో అద్భుత విజయం సాధించారని, వైసిపి కంచుకోటను బద్దలు కొట్టినందుకు, మునుపెన్నడూ లేని మెజార్టీ సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఉదయగిరి అభివృద్ధికి సంబంధించి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించి సేవకుడిగా నిలిచి ఉదయగిరి అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారాని తెలిపారు. ముందుగా కాకర్ల దంపతులు కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

లక్ష్యాలకు చేరువుకావాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

పండ్ల తోటలు పెంపకానికి 200 ఎకరాలు లక్ష్యంగా తీసుకున్నామని ఆ లక్ష్యాలను సిబ్బంది చేరువ కావాలని ఎపిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా పండ్ల తోటలు పెంపకానికి 200 ఎకరాలు ఈ ఏడాది కూడా తీసుకున్నామన్నారు. ఈ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలోని సాగుచేసే రైతులను గుర్తించి వారి అన్ని విధాల సహరిం చాలన్నారు.మండలంలో పండ్ల తోటల పెంపకానికి సంబంధించి రైతులు తమ వివరాలను తెలిపితే ప్రతిపాదన పంపిస్తామన్నారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టిలతో పాటు ప్రతి ఒక్కరికీ కచ్చితంగా పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో టిఎలు, ఎఫ్ ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆనం' గెలుపు పై సంబరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం , జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సార్వత్రిక ఎన్నికలలో విజయ ఢంకా మోగించడంతో గురువారం పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సందర్భంగా సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరులో ఆనం రామనారాయణ రెడ్డి గెలవడం ఎంతో శుభ పరిణామమని కొనియాడారు. వార్డు ప్రజలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో వార్డు నాయకులు గురునాథం సీనయ్య, నాగులూరు ప్రసాద్, గురునాథం తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, దయ్యాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలతో విజ్ఞానం

ప్రజాశక్తి-కోవూరు

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహద పడతాయని యల్లాయపాలెం గ్రంథాలయ అధికారి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాల వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న 30 మంది విద్యార్థులకు పి రంగారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ అధికారి సురేందర్ రెడ్డి

మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలతో విద్యార్థుల్లో విజ్ఞానం, .నైతిక విలువలు పెంపొందు తాయన్నారు.కార్యక్రమంలో శరణ్య రిసోర్స్ పర్సన్‌కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందుతుందని ప్రభుత్వం ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురు వారం మండల పరిధిలోని జి.చెర్లోపల్లి, వడ్డేపాలెం గ్రామాల్లో బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రభుత్వ పాఠశాలల బోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థుల ఇంటికి వెళ్లి ఆరవ తరగతికి తమ పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందే విద్యపై అవగాహన కల్పించామన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన తోపాటు డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు పాఠాలను బోధిస్తామని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్చాలని ఇంటింటా పర్యటన చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయబ్ సుబ్బారెడ్డి,ఫణి, తదితర ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌లో 105 మంది ఎంపిక

ప్రజాశక్తి-కావలి

ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో 105 మంది ఎంపికయ్యారు. 60 మంది విద్యార్థులు రైనెక్స్ కంపెనీ కి ఎంపిక కాగా, 45 మంది ఆల్ ట్రూయిస్ట్, కంపెనీకి ఎంపికయ్యారు. రెండు రోజులపాటు జరిగిన ఈ ఎంపికల్లో ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు, వివిధ డిగ్రీకాలేజీల, ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా ఎంపికయ్యారు. గురువారం ఈ సందర్భంగా కళాశాల కరస్పాం డెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ రైనెక్స్ కంపెనీ లో ఉద్యోగం పొందిన వారికి వార్షిక వేతనం రూ.5.2 లక్షలుగా ఉంటుందని, ఆల్ ట్రూయిస్ట్ కంపెనీకి ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.2 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మాకాలేజీలోని విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు.కాలేజీలో నిర్వహిస్తున్న క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ద్వారా ఇతర కాలేజీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు.చదువుతో పాటు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు గురువారం "మీకోసం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యం లో అమెరికా నివాసి" అకర్మన్ టెక్నాలజీ" అధినేత కట్టా నోయల్ స్వర్ణలత కుమారుడైన కట్టా అలెన్ పాల్ పుట్టిన రోజు సందర్భంగా చికెన్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో దిలీప్ కుమార్,రాయపాటి మాట్లాడుతూ అమెరికాలో ఉండి కూడా మన ప్రాంతంలో నివసించే పేదల కోసం ఏదొకటి చేయాలని తలంపుతో తన కుమారుడి పుట్టినరోజు వేడుకలను బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న పేద ప్రజల మధ్య జరపడం చాలా సంతోషమన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేయడానికి అవకాశం ఇచ్చిన నోయల్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కాలనీలో నివసించే వారందరు చెడు అలవాటులకు బానిసలు కాకుండాపరిశుభ్రతనుపాటిస్తూ పిల్లలకు కూడా శుభ్రతనేర్పిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కాలనీ వాసులకు హితవు పలికారు.ఈ కాలనీలో ఆరోగ్య పరమైన,విద్యాపరమైనఇప్పటికీ ఆధార్ కార్డులు కూడా లేని వారి సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. జిల్లాస్థాయి ప్రభుత్వాధికారులు ఇటువంటి కాలనీల వైపు దృష్టి సారించాలని విద్య, వైద్యంకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని కోరారు. పట్టణానికి దూరంగా ఉన్నా ఇటువంటి కాలనీలలో నివసించే పేదలను ఆదుకోవడంలో మీకోసం సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదన్నారు. మనసున్న ప్రతి దాత ఆకలితో ఉన్న ఇలాంటి వారిని ఆదుకొనివారి ఆకలిని తీర్చాలని కోరారు. చేవూరుచిన్న మాట్లాడుతూ మీకోసం సంస్థ ఇటువంటి అన్నదాన కార్యక్రమాల ద్వారా పేదల కడుపు నింపడం చాలా గొప్ప

భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

విషయమన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న చిన్న పిల్లలకు పాఠశాల లేనందు వలన ప్రభుత్వం ఈప్రాంతంలో ప్రాథమిక పాఠశాలఏర్పాటు చేస్తే,ఇక్కడ పిల్లలు అందరు చక్కగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడ నివసించే బడి బయట పిల్లలు అందరూ రాబోయే రోజుల్లో పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్లాలని, ఆరు సంవత్సరాల వయసున్న పిల్లలు ప్రాథమిక విద్యనభ్యసించాలని కోరారు. మీకోసం టీం సభ్యులందరూ అలెన్ పాల్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఆశీర్వచనాలతో ఆశీస్సులుఅందించారు. కార్యక్రమంలో మీకోసం సభ్యులు ఎం ఏ రవికుమార్, మారుతిరామారావు, నూర్జహాన్, బాబ్జి, రాజేష్,గౌతమ్, నికిత్, తదితరులు పాల్గొన్నారు.

పది' ప్రతిభామూర్తులకు అభినందనలు

ప్రజాశక్తి-కోవూరు

2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం "ఆపస్" ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాలలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్ కుమార్, పి.వి.రత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కషి చేయడం వల్లే మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత, ఆపస్ జిల్లా అధ్యక్షులు కే. రాజగోపాల్, బుచ్చిరెడ్డిపాలెం మండల గౌరవ అధ్యక్షులు ఎం.రవి అధ్యక్షులు కే.హజరత్, ప్రధాన కార్యదర్శి పూల మల్లికార్జున పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

అంబరాన్నంటిన టిడిపి నాయకుల సంబరాలు

సంబసంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అమలులోని ఎన్నికల కోడ్ ముగియడంతో మండలంలో గురువారం టిడిపి, జనసేన నాయకులు సంబరాలు చేశారు. మండలంలోని విరువూరు, వరికుంటపాడు, ధర్మవరం, గణేశ్వరపురం, జి.కొండారెడ్డి పల్లి, మహ్మదాపురం, తోటల చెరువుపల్లి, టి.కొండా రెడ్డి పల్లి, తిమ్మారెడ్డిపల్లి, పెద్దిరెడ్డిపల్లి, ఆయా గ్రామాలలో గ్రామ, మండల స్థాయి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి బాణాసంచాలు కాల్చి రంగులు చల్లుకుంటూ వీధులు వెంట కోలాహాలంగా సంబరాలు నిర్వహించారు. కాకర్ల, వేమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఆనందంగా మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర వెంకయ్య, చంద్ర ఉమామహేశ్వరరావు, తెలుగు యువత ముజ్జే లక్ష్మీనారాయణ, మహ్మదాపురం మాజీ సర్పంచ్ చంద్ర ప్రభాకర్ నాయుడు, వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, టిడిపి నాయకులు పేరం సుధాకర్ రెడ్డి, యర్రగుటి మాలకొండా రెడ్డి, నాదెళ్ల రాజా, జానీ బాయ్, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, గంగవరపు పుల్లయ్య, మాలెం రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేత పోరంబోకు ఆక్రమణ పై పిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చౌట భీమవరం రెవెన్యూ పరిధిలోని మేత పోరంబోకు భూముల ఆక్రమణ పై ఆ గ్రామ టీడీపీ నాయకులు అనిల్ కుమార్ విఆర్ఒకు గురువారం పిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో సుమారు 500 ఎకరాలు మేత పోరంబోకు భూములున్నాయని తెలిపారు. ఈ భూముల ద్వారా రైతులు వారి పశువుల పోషణకు అవసరమైన మేతకు ఉపయోగించుకుంటున్నారు. కొందరు వ్యక్తులు మేత పోరంబోకు భూములను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారులను ప్రలోభ పెట్టి పట్టాలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 442 సుమారు 7 ఎకరాల మేత పోరంబోకు భూమి ఉండగా గ్రామానికి చెందిన హాజరతయ్య అనే వ్యక్తి సుమారు 1.5 ఎకరాల భూమిని అధికారులను ప్రలోభ పెట్టి నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేయించుకున్నారనీ తెలిపారు. అధికారులు పట్టాదార్ పాస్ బుక్ సైతం ఖాతా నెంబర్‌తో అందజేశారన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి మేత పోరంబోకు భూములను ఆక్రమణ దారులనుండి తొలగించి ఇచ్చిన పట్టాను రద్దు చేయాలనీ కోరారు. ఈ విషయముపై చర్యలు తీసుకోకపోతే ఎమ్మెల్యే రామనారాయణ రెడ్డి ద్వారా జిల్లా ఉన్నత అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని తెలిపారు.

ఆటో బోల్తా-ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈసంఘటన స్థానిక బస్టాండ్ సెంటర్లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. ప్రకాశం జిల్లా పామూరు నుంచి తూర్పు బోయమడుగుల గ్రామానికి వెళుతుండగా జాతీయ రహదారి నుంచి తూర్పు బోయమడుగుల గ్రామం వద్ద ఆటో వేగంగా రావడంతో అదుపుతప్పి గోడను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు, ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానికులు 108 సహాయంతో వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

ఇసుక అక్రమ తరలింపును అడ్డుకున్న టీడీపీ

ప్రజాశక్తి-మర్రిపాడు:మండల కేంద్రానికి సమీపంలోని రీచ్ నుంచి ఇసుకను అక్రమంగా తరలి స్తున్న లారీలను టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. అనంతరం ఆత్మకూరు సిఐ వేణు, ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, సెబ్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు రీచ్ వద్దకు చేరుకొని ఇసుక ను అక్రమంగా తరలిస్తున్న రెండు మిషన్లను, నాలుగు లారీలు, ఒక టిప్పర్, నాలుగు ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మైనింగ్ అధికారులు ఇసుక రీచ్‌ను స్వాధీనం చేసుకోవాలని ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

విడవలూరులో ఓ మోస్తరు వర్షం

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని పలు గ్రామా లలో గురువారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో సుమారు మూడు గంటల పాటు వర్షం కురిసింది. నాలుగు రోజులుగా 45 డిగ్రీలు ఎండ తీవ్రత వలన పిల్లలు, వృద్ధులు, ప్రయాణికులు గ్రామాలలో తిరగకుండా ఇళ్లలోనే ఉన్నారు. వాతావరణం చల్లబడడంతో కాస్త ఊపిరి పీల్చు కున్నారు. ఈ కాస్త వర్షానికి కరెంటు అంతరాయం ఏర్పడింది. రోడ్లు గుంతల మయంగా ఉండడంతో చెరువులను తలపిస్తున్నాయి. అధికారులు ఇకనైనా స్పందించి రోడ్లకు మం ̃మ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంతు చిక్కని వ్యాధులపై పరిశోధన చేయాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు :మండలంలోని పైనాపురం పంచాయతీలో దిబ్బపై హరిజనవాడ, దేవర దిబ్బ గిరిజన కాలనీలో ప్రజలు నాలుగు రోజుల నుంచి విరోచనాలు, వాంతుల బారిన పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య తెలిపారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వందలాది మంది భాదితులు నెల్లూరులో అనేక ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. కారణం తెలియడంలేదన్నారు. నాలుగు రోజుల నుంచి రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంద న్నారు. ఈ గ్రామాల చుట్టూ కాలుష్యంతో కూడిన యాష్ పాండ్లు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉన్నా యన్నారు. వీటి వలన వెలువడే దుమ్ము, ధూళి, పొగ, బూడిద కలుషితమైన నీరు తాగినందున ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారని అక్కడ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. తక్షణమే పరిశ్రమల యాజమాన్యాలు వారు స్పందించి ఆ గ్రామాలలో సిఎస్ ఆర్ నిధుల ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చులను పరిశ్రమల యాజమాన్యాలు బరాయించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. తక్షణమే పరిశుభ్రమైన మంచినీరు అందించాలని కోరారు. ఆ గ్రామాల్లో జిల్లా అధికార యంత్రాంగం సమగ్రమైన పరిశోధన జరపాలని తెలిపారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఆనం, వేమిరెడ్డిలను కలిసిన 'కంచి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులపై జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో హోరాహోరీ పోరులో కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా గురువారం సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్య అన్నదాత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి మిత్ర బంధంతో కలిసి ఆనంను శాలువాలతో సత్కరించారు.అనంతరం నెల్లూరు జిల్లా ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డి మీ హయాంలో ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా జరగలేదని కొనియాడారు. ఆత్మకూరుని ఆంధ్ర రాష్ట్రంలో నెంబర్ వన్ అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు. దాంతో ఆనం రామనారాయణ రెడ్డి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆత్మకూరు నియోజకవర్గానికి మీరు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు అభినందనీయం చాలా ఆదర్శమన్నారు.కార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి, రామాల హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా నా భార్య **షేక్.కరిమున్నీసా** పేరిటికి కోవూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో **తే17-06-1995**దిన **దస్తావేజు నెం.612/95** గా రిజిష్టరు కాబడిన విక్రయ పత్రము నా బార్య తదనంతరం నాకు హక్కు కలిగి ఉన్నది. సదరు పత్రము **తే02-06-2024** దిన **ఉదయం 10.30 గం॥లకు** కోవూరు మెయిన్ బజార్ నందు జెరాక్స్ షాపుకు వెళుతుండగా పోయినది. సదరు విక్రయ పత్రము ఎవ్వరికైననూ దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసినది.

షేక్.నాయబ్ రసూల్, తండ్రి **బాషా**,
మసీదు వీధి, కోవూరు, సెల్: **9441444695**

డాక్యుమెంట్లు పోయినవి

మొగళ్ళపల్లి మాల్యాద్రి లక్ష్మి నరసింహారావు అను నాకు చెందిన కావలి మండలం, ముసునూరు గ్రామ **సర్వే నెం.787/1** లోని **245 ప్లాట్** నెంబరుకు చెందిన **7219/2010, 203/1987** నెం.లు గల ఒరిజినల్ రిజిస్టర్డ్ లింకు డాకుమెంట్లు పోయినవి. దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు
మొగళ్ళపల్లి లక్ష్మినరసింహ రావు
సెల్ : **8309062295.**